## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మరికల్: మండలంలోని వెంకటాపూర్ 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మూడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవికాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయడంతో 9గంటల నుంచి 12 గంటల వరకు వెంకటాపూర్‌తో పాటు రాకొండ, పెద్దచింతకుంట గ్రామాలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### నేడు రాయికోడ్‌లో పశువైద్యశిబిరం

నర్వ: నేడు రాయికోడ్, రాజుపల్లిలో పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డా. అశోక్ తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందించేందుకు ఏర్పాటుచేసే ఈ శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులు గాలికుంటు వ్యాధి భారిన పడకుండా తప్పకుండా టీకాలను వేయించాలన్నారు.

### ఎస్‌ఐకి సన్మానం



ఊట్కూరు: మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన ఎస్‌ఐ శ్రీనివాసులుకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్, లింగం, అశోక్, జమాల్ పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై దాడి



ధన్వాడ: మండలంలోని గున్ముక్ల గ్రామ పరిధిలో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.23.160, అలాగే 6 సెల్ ఫోన్లు, 5 బైకులు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు.. ఎస్‌ఐ రమేష్ మాట్లాడుతూ.. పేకాట ఆడుతున్న ఆరుగురిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### సీఎం సోదరుడి ఆరోగ్యం కోసం పూజలు

నారాయణపేట రూరల్ : సీఎం రేవంత్ సోదరుడు, కాంగ్రెస్ నాయకులు ఎనుమల తిరుపతిరెడ్డి గుండెపోటుతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మండలంలోని శేర్నపల్లిలో పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

### చలి వేంద్రం ప్రారంభం



నారాయణపేట రూరల్ : వేసవి సందర్భంగా బాటసారుల దాహార్తిని తీర్చడానికి కృషిచేస్తున్నట్లు శక్తిపీఠం వ్యవస్థాపకుడు శాంతానంద్ పురోహిత్ అన్నారు. పట్టణంలోని సుభాష్‌రోడ్డులోని సంత్‌మ శ్ మూల మహాసంస్థానం వద్ద శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధన్‌మోహన్‌రెడ్డి, యాద్గీర్‌నారాయణరెడ్డి, రాములు, మురళీధర్, విశ్వావసు పురోహిత్, దోమసుధాకర్, లింగ, శివానంద్‌పురోహిత్ పాల్గొన్నారు.

### 'హరినామ సంకీర్తన'లో జైనల్లీపూర్ వాసులు

మహబూబ్‌నగర్ రూరల్: మండల పరిధిలోని జైనల్లీపూర్ శాంతిముఖ ఆంజనేయస్వామి భజన మండలి సభ్యులు తిరుమల అఖండ హరినామ సంకీర్తనలో శుక్రవారం పాల్గొన్నారు. స్వామివారి కీర్తనలు ఆలపించారు. మండలి సభ్యులు ఎల్పటి మన్యం, సున్నాల గోవర్ధన్, గంజి ఆంజనేయులు, గొడుగు యాదయ్య, ఎల్పటి నర్సిములు, యాదయ్య, సున్నాల శ్రీనివాసులు, ఎల్పటి బాలరాజు తదితరులు ఉన్నారు.





కోస్గిలో..



ఊట్కూరులో..



నారాయణపేటలో..

# భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు



నారాయణపేటలో కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

మక్తల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శుక్రవారం పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. అలాగే మల్లికార్జునస్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు.. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మండలంలోని మా ద్వార్‌లో గట్టుతిమ్మప్ప ఆలయ ఆవరణలో లింగేశ్వర మఠంలో, వీరాబ్రహ్మంగారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

నర్వ: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాల్లో పరమేశ్వరుడికి అభిషేకాలను అర్చకులు నిర్వహించారు. ఆలయాల్లో శివరాత్రి జాగరణ సందర్భంగా ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

ఊట్కూరు: మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. పులిమామిడిలో రామలింగేశ్వర ఆలయం, నిడుగుర్తిలో గౌరీశంకర ఆలయం, ఇడ్లూరు శంకరలింగేశ్వర స్వామి ఆలయం, ఊట్కూరులో ఈశ్వర్ మందిర్, మూకి బసవన్న తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అనంత్‌కుమార్‌గౌడ్, విజయన్‌గౌడ్, మహేష్ పాల్గొన్నారు



మద్దూర్‌లో..

మద్దూరు: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో కాచువాగు శివాలయం, నీలకంఠస్వామి ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులు స్వామివారి అభిషేకం, తదితర పూజలు చేశారు. రెనివట్ల, నాగిరెడ్డిపల్లి, పల్లెర్ల, నందిపాడ్, భూనీడ్, కొత్తపల్లి, నిడ్జింత తదితర గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. అలాగే మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులో సిద్దేశ్వరస్వామి ఉత్సవాలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే గణపతి హోమం, రుద్రహోమం, 108 కళశపూజ కార్యక్రమాలు బాలప్పస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం నుంచి పల్లకిసేవా ఊరేగింపుగా సిద్దేశ్వరాలయం వరకు కొనసాగింది.

మాగనూర్: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరుడి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు స్వామివారి అభిషేకం, తదితర పూజలు చేశారు.

ధన్వాడ: శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని కంసాన్‌పల్లిలో ఉన్న శివాలయంలో స్వామివారికి ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మరికల్: మండలంలో అన్నా గ్రామాల్లో భక్తులు సాయంత్రం శివాలయాలకు అధిక సంఖ్యలో రావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. రాత్రి జాగరణచేసి శివాలయం వద్ద భజనలు నిర్వహించారు.



మరికల్‌లో..

#### వైభవంగా ఉమామహేశ్వర కల్యాణం

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీ లక్ష్మిగణపతి ఆలయంలో గణపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమామహేశ్వర కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య మేళతాళాలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. రాత్రి రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పాలంకరణ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు కొనసాగించారు. శనివారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తిలీప్, సీతారాం దీక్షిత్ తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో శివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. హిందు సోదరులు, మహిళలు తెల్లవారుజామునే తలంటు పోసుకుని శివాలయాల్లో అభిషేకం, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బైరంకొండ శివాలయం, జిలాల్‌పూర్ కర్రెప్పస్వామి దేవాలయంలో స్వామివారి పల్లకి సేవా, రథోత్సవం కార్యక్రమాలు కనుల పండువగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో విద్యాధర్, ధరణీధర్, శ్రీధర్‌రావు, రఘుప్రేమ్, అనిల్, విజయ్, శేషు, ప్రకాష్, పాండు, బాలప్ప, గోపాల్‌రెడ్డి, రాఘవేంద్ర పాల్గొన్నారు.



బైరంకొండలో స్వామివారి రథోత్సవం



మాగనూర్‌లో ..



మరికల్‌లో..



నాగిరెడ్డిపల్లిలో పల్లకి సేవా నిర్వహిస్తున్న భక్తులు

## శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు



మద్దూర్ నుంచి శ్రీశైలానికి బయలుదేరివెళ్తున్న శివస్వాములు

మద్దూరు: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివస్వాములు శుక్రవారం శ్రీశైలానికి బయలుదేరివెళ్లారు. ఈ మేరకు.. గ్రామాల్లోని శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయంలో గురుస్వాముల చేత ఇరుముడులను కట్టుకొని మేళతాళాల మధ్య కుటుంబ సభ్యులు ఊరేగింపుగా సాగనంపారు. శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములులో కనకాద్రి, శ్రీనివాస్, అరుణ్, గోవిందు, నర్సింహారెడ్డి, వెంకప్పగౌడ్, చెన్నయ్య, హన్మప్ప, భాస్కర్, విశ్వనాథ్‌రెడ్డి ఉన్నారు.

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో శుక్రవారం ఘనంగా జల్దిబిందె ఉత్సవాలను నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్తులు గ్రామ శివారులోని బావి నుంచి జల్దిబిందె ద్వారా ఊరేగింపుగా నీళ్లు తెచ్చి శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అలాగే మండలంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఇరుముడి కట్టుకుని శ్రీశైలం తరలివెళ్లారు.



మరికల్‌నుంచి శ్రీశైలం వెళ్తున్న స్వాములు

## ఆర్థిక స్వావలంబన సాధించాలి



నారాయణపేట సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందికి సన్మానం

నారాయణపేట రూరల్ : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలని బాలకేంద్రం సూపరింటెండెంట్, ఎస్సీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ గీతను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆస్పత్రిలో పేదవారికి చీరలు పంపిణీ చేశారు. అంతకుముందు మహిళలతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పోలీసుశాఖలో నారాయణపేట సర్కిల్ కార్యాలయంలో దామరగిద్ద ఎస్‌ఐ వసంత, కానిస్టేబుళ్లు అనిత, వెంకటేశ్వరమ్మలను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర కో కన్వీనర్ మమత హాజరై మాట్లాడారు. స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిర్మూలించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్లో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాలైన ఆటాపోటీల్లో గెలుపొందిన విజేతలకు డీఈఓ కార్యాలయ సెక్టోరియల్ అధికారి నాగార్జున్‌రెడ్డి బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో సంగ నర్సింహులు, జ్ఞానామృత, రామకృష్ణ, సువర్ణ, రాఘవి, రాజేష్, డాక్టర్ విశ్వనాథ్, ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణదేవ్, శ్రీలత, బలరాం, నరహరి, స్రవంతి, కవిత, పవన్, పీఈటీ రమణ, శ్రీలత పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్‌ఓ



వైద్యులను సత్కరిస్తున్న సభ్యులు

### విజేతలకు బహుమతుల అందజేత



మక్తల్: మహిళ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శుక్రవారం ఖోఖో క్రీడలను జిల్లా అథ్లెటిక్స్ అసోషియోషన్ చైర్మన్ మాజీ మార్కెట్ నర్సింహాగౌడ్ ప్రారంభించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 14టీంలు పాల్గొన్నాయి. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలం, కావలి ఆంజనేయులు, రూప, దీప, స్వరూప, శిల్ప, శివశంకర్, వెంకటేష్, పుష్ప, వరలక్ష్మి, సౌమ్య, శివశంకర్‌రెడ్డి, భాస్కర్, దామోదర్ పాల్గొన్నారు.

### మహిళ పోలీసుల సేవలు భేష్

ఆత్మకూర్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని పోలీసుల విధుల్లో మహిళా ఉద్యోగుల సేవలు ఉన్నతమైనవని సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక సీఐ కార్యాలయంలో మహిళా పోలీసులను సత్కరించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వ్యాపార, రాజకీయ, ఉద్యోగ, ఇతర రంగాల్లో మగవారికిధీటుగా రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా చట్టాల గురించి న్యాయవాదులు క్లుప్తంగా వివరించారు. మహిళా పోలీసులు పుష్ప, రాణి, సువర్ణ, నాగవేణి, బాలయ్య పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి



జాజాపూర్ ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న కేంద్ర బలగాలు

నారాయణపేట రూరల్ : ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు వినియోగించుకునే స్వేచ్ఛ ఉందని, భయపడకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ కృష్ణదేవ్ అన్నారు. మండలంలోని చిన్నజట్రం, జాజాపూర్ గ్రామాల్లో శుక్రవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల సంఘం, పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల విషయంలో ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



టీకాను వేస్తున్న పశువైద్యసిబ్బంది

మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశువు కాపరులు గాలికుంటు నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యురాలు యశోద సూచించారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ మేరకు.. ముందు జాగ్రత్తగా గ్రామాల్లో పశువుల కాపరులు తప్పకుండా వారి జీవాలకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వినయ్‌కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

### 10న వార్షికోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రంలోని భారత్‌స్కాట్స్, గైడ్స్ భవన్‌లో సంస్థ 4వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ప్రముఖ రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి తదితరులు హాజరవుతారని తెలిపారు. అదే విధంగా కవి సమ్మేళనం, నృత్యప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

## 11 నుంచి పరమేశ్వరస్వామి జాతర

- వారం రోజుల ఉత్సవాలు
- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

ఆత్మకూర్: పట్టణ శివారులోని చెరువులో వెలసిన స్వయంభూ పరమేశ్వరస్వామి జాతర సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 11, 12, 13 వ తేదీల్లో రాత్రి 9గంటలకు తేరు మహోత్సవం కన్నులపండుగగా జరుగనుంది.

-1560వ సంవత్సరంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన ఓ రైతుకు లింగం ఆకారంలో ఉన్న రాయి దొరికింది. ఆ రాయిని వ్యవసాయ పనులకు రైతు వినియోగించుకునేవారు. ఉదయం అయ్యేసరికి ఆ రాయి యథాస్థితికి వచ్చి ఉండేది. అనుమానం వచ్చిన ఆరైతు రాత్రి సమయంలో మేల్కొని గమనించాడు. సాక్షాత్తు పరమేశ్వరుడు స్వయంభూగా ఇక్కడ వెలిసినట్లు గుర్తించి ఆ లింగాన్ని అక్కడే ప్రతిష్ఠించి పూజలు చేయసాగారు. అనంతరం అప్పటి సంస్థానధీశులు ఆలయాన్ని నిర్మించి మహాశివరాత్రి అనంతరం వచ్చే అమావాస్య నుంచి జాతరను చేయడం ప్రారంభించారు. ఆత్మకూర్ సంస్థానాధీశుల కాలం నుంచి పరమేశ్వరస్వామి జాతరగతంలో ఘనంగా నిర్వహించేవారు. కొన్ని అనివార్య కారణాల వల్ల జాతర ప్రభ కోల్పోగా.. ఆత్మకూర్‌లో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి జాతర పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున నిర్వాహకులు ఏర్పాట్లు చేపడుతున్నారు. వారం రోజుల పాటు జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమ, మంగళ, బుధవారం రాత్రిల్లో మూడు రోజులపాటు ప్రత్యేక పూజలతో పాటు పల్లకీసేవ, రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.